# ఆధారం కలిసింది

ఎస్. సీత

"పోస్ట్!" అన్న కేక విని త్రుళ్లిపడి వాకిట్లోకి పరుగెత్తింది, సరళా. కానీ, ఆశ నిరాశే అయింది. అది తను అనుకొన్న ఉత్తరం కాదు. తన తండ్రికి ఎవరో స్నేహితుడు వ్రాశాడు.

తను గబగబా తన గదిలోకి వచ్చి మంచంమీద పడుకొన్నది. తన మనస్సు గతంలోకి వెళ్లింది.

సరిగ్గా ఇప్పటికి ఏడాది క్రితం. వారు ఆరోజు చూడటానికి వస్తున్నారు. అప్పటికి ఎన్నో సంబంధాలు రావడం, పోవడం జరిగాయి. కానీ, ఒక్కటీ కలిసిరాలేదు. తనకు చక్కదనం, చదువు, సంగీతం అన్నీ ఉన్నాయి. కానీ, ఏం లాభం? నాన్న కట్నం బాగా యివ్వలేడు. కొద్ది కట్నంతో ఎవరూ ఒప్పుకోరు. ఇదికూడా అంతే అనుకొంది. ఆ ఉద్దేశ్యంతోనే తను ఎంతకూ తయారు కాక పోవడం, అమ్మ కేకలు వేయడం, దానితో లేచి, ఉన్నదానిలోకెల్ల నచ్చిన బ్లూ క్రేప్ చీర, నల్లని వెల్వెటు జాకెట్ వేసుకొని ముస్తాబు అయి చాపమీద కూర్చుంది. మనసు బెరుకుగా ఉండి తలయెత్తి ఆయన వంక చూడలేదు. ఆయన తల్లితండ్రులకు ఒక్కరే కొడుకు. ఆస్తికూడా బాగానే ఉంది. డాక్టరీ ప్యాస్ అయి ఈమధ్యనే ప్రాక్టీసు పెట్టారట. అలాంటి ఆయనకు తను నచ్చుతుందా? ఈ ఆలోచనలతోనే సతమతమవుతూ ఆయనవంక కళ్లెత్తి



*వివాహం కేవలం వైయక్తికమైన విషయంమాత్రమే కాదు; సామాజికమైనదికూడా. అందునా ఆత్మీయులతో అనుబంధానికి సంబంధించినది. కనుకనే తత్సంబంధమైన సమస్యల పరిష్కారం వ్యక్తుల శక్తి సామర్థ్యాలకు మించినదిగా ఉంటుంది.*

చూసింది. ఆయన తనవంకే చూస్తున్నారు. తను సిగ్గుపడి చప్పున తల వంచుకొంది. పక్కనే ఎవరో 'నీ పేరు ఏమిటమ్మా?' అన్నారు. చెప్పింది. ఆయనే 'ఒక పాట పాడండి' అన్నారు. తను సిగ్గుపడుతూనే ఒక పాట పాడింది. ఆయన 'చాలా బాగుంది' అన్నారు. తరువాత వారు పిల్ల నచ్చిందనటం, కట్నం ఐదువేలకు మాట్లాడుకోవటం, లగ్నం పెట్టుకోవటం జరిగాయి. పెళ్ళికూడా నాన్న బాగానే చేశాడు. కానీ, కట్నంతాలూకు డబ్బు మూడువేలు ఇవ్వలేదు. అందుకని అత్తవారింటి దగ్గరినుంచి ఇంతవరకూ ఏ కబురూ లేదు. పోనీ, ఆయన దగ్గరినుంచి ఉత్తరమైనా వస్తుంది అనుకొంటే అదీలేదు. ఆలోచించి, ఆలోచించి చివరకు నిద్రపోయింది, సరోజ.

"సరూ! సరూ! ఏమిటీ మొద్దు నిద్ర?" అన్న శారద పిలుపుతో ఉలిక్కిపడి కళ్ళుతెరిచి ఒళ్ళు విరుచుకుంటూ, ఎదురుగా ఉన్న గడియారం వైపు చూసింది. సరిగ్గా ఐదు అయింది. అబ్బా, చాలాసేపు నిద్రపోయానన్నమాట అనుకొంది.

"శారదా! ఎప్పుడు వచ్చావే?" అంటూ శారద వంక చూసింది. తెల్లని సిల్కుచీర, ముదురు ఆకుపచ్చ జాకెట్టు, ఒంటినిండా నగలతో సాక్షాత్తు లక్ష్మీదేవిలా కనపడింది తన స్నేహితురాలు.

"రా! కూర్చో! ఏమిటీ విశేషాలు? ఎప్పుడు వచ్చారు? ఎక్కడ ఉంటున్నారు? అమ్మా! శారద వచ్చింది, కాఫీ పంపించు" అంటూ తల్లిని కేకవేసింది.

సరూ, శారదా కబుర్లలో పడిపోయారు. మాటలలో తేలిన సారాంశం: శారద భర్త ఉద్యోగం చేస్తున్న ఊరూ, సరూ అత్తవారి ఊరూ ఒక్కటే. శారద భర్త గెజిటెడ్ ఆఫీసరు. అత్తగారికి కూతుళ్ళు లేకపోవటంవల్ల, శారదనే కూతురులా చూసుకొంటున్నది. పని అంతా అత్తగారే చూసుకోవడంవల్ల, శారదకు వేరే పని ఏమీ లేదు. రెండు పూటలా కాఫీ, టిఫిన్, భోజనం, పుస్తకాలు ముందర వేసుకొని చదువుకోవడం, సాయంత్రం తన భర్త రిక్షం ఆఫీసు నుంచి రావటంతోనే సినిమాకో, షికారుకో పోతూ ఉండడమూను. 'అదృష్టవంతురాలు శారద!' అనుకొన్నది సరూ.

"అయితే, శారదా! నగలంటే నీకు ఇష్టం లేదుగా? ఇవ్వు డెలా పెట్టుకొన్నావ్?"

"ఏమి చేయమంటావే? మా అత్తగారికి, మావారికి కూడా నగలంటే ఇష్టం. వాళ్ల ఇష్టమే నా ఇష్టం" అని నవ్వింది.

ఇంతలో సరోజ తల్లి శాంతమ్మగారు కాఫీ తీసుకొచ్చి "బాగున్నావా, శారదా?" అంటూ పలకరించింది.

"అంతా బాగానే ఉన్నామండీ, పిన్నిగారూ!" అంది శారద.

"చూశావా, మా సరూ సంగతి? కట్నం ఇంకా మూడువేలు యివ్వాలమ్మా. మీరిద్దరూ చిన్నప్పటినుంచీ స్నేహితులు కనుక చెపుతున్నాను. డబ్బు ఇస్తేగాని కోడల్ని తీసుకొని వెళ్ళరట. ఎక్కడినుంచి తెచ్చేది డబ్బు? పిల్లాజల్లాతో, చాలీచాలని జీతాలతో కట్నాలు ఎక్కడ యివ్వగలం చెప్పు? అక్కడికీ పెద్దపిల్ల పెళ్లిగదా అని అప్పుచేసి డబ్బు తీసుకువస్తే పెండ్లికే ఆ డబ్బంతా సరిపోయింది. ఆ అప్పే తీరలేదు. ఇంకా ఎవరు ఇస్తారు? ఏమో, దాని అదృష్టం ఎల్లాఉంటే అల్లా జరుగుతుంది" అంటూ లోపలికి వెళ్లిపోయింది శాంతమ్మగారు.

సరూ మళ్లీ విచారంలో మునిగిపోయింది. 'ఎందుకే సరూ, దిగులు? ఏదో ఉపాయం ఆలోచించాలి గానీ" అన్నది శారద.

"ఏమి ఉపాయం ఆలోచించమంటావే, శారదా? పోనీ, నీవే ఆలోచించు."

"ఏముందీ? ఎక్కడైనా ఉద్యోగం చెయ్యి. డబ్బు కూడబెట్టు."

"ఏమి ఉద్యోగం చెయ్యనూ? అంత డబ్బు ఎప్పుడు కూడబెట్టనూ? అయినా వాళ్ళు ఇష్టపడతారో, లేదో?"

శారద కొంచెంసేపు ఆలోచించి అన్నది: "మీ ఆయన డాక్టరు కదా? ఆయనదగ్గర నర్సుగా చేరు. ఎలాగా మేము అక్కడే ఉన్నాం గదా! మా దగ్గరే ఉందువుగాని" అన్నది శారద.

"సరే. ఆలోచిస్తాను" అంది సరూ.

ఇంతలో శారదకు పేరంటం సంగతి జ్ఞాపకం వచ్చింది. తమ స్నేహితురాలు ఇందిరకు శ్రావణ పట్టి తెచ్చారు. తనూ, సరూ వెళ్లవచ్చుగదా అని ఇక్కడకు వచ్చింది. ఇక్కడ మాటలలోపడి ఆ సంగతే మరిచిపోయింది. "లే సరూ! త్వరగా తయారవ్వు. పేరంటానికి వెళదాము" అంది. అప్పటికిగానీ గుర్తుకురాలేదు, ఈరోజు శ్రావణ శుక్రవారం అన్న సంగతి సరూకు. సరే వెళదామంటూ లేచింది.

శారదా, సరూ కలిసి పేరంటానికి వెళ్లారు. అప్పటికే ముత్తయిదువులందరూ వచ్చారు. ఇందిర కొత్తచీర కట్టుకొని అటూ, ఇటూ తిరుగుతున్నది. వీళ్ళు యిద్దరినీ చూసిన ఇందిర, చాపమీద కూర్చోపెట్టి, తనుకూడా వారిపక్కనే కూర్చుంది. ఇంతలో ఒకావిడ సరోజను చూసి, "నీకేమి తెచ్చారే, సరోజా?" అంది. సరోజ ఏమీ మాట్లాడలేదు.

"పెండ్లి అయ్యింది. తరువాత ఎవ్వరూ


కావలెను

ఎలెక్ట్రికల్ ఇన్‌స్టలేషన్ల మెయింటెనెన్సు యొక్క ఛార్జి తీసికొనుటకు, అర్హతగల ఎలెక్ట్రికల్ ఇంజనీరు కావలెను. న్యూస్‌పేపర్ ప్రింటింగ్ ప్రెస్‌లో లోగడ అనుభవము కలిగియున్న అభ్యర్థులకు ప్రాధాన్యమివ్వబడును. దరఖాస్తులు దిగువ అడ్రసుకు పంపండి:

The Manager, Indian Express, Newspaper House, Sassoon Dock, Bombay-5.

ఉబ్బసమునకు,

బొంకోలో

దగ్గు-ఆయాసమును అతిశీఘ్రంగా నివారించును.

అన్నిమందుల షాపులలో దొరకును

శ్రీ వెంకటేశ ట్రేడర్సు,

గాంధీనగరం లక్ష్మణరెడ్డిగారి రోడ్డు... విజయవాడ-2.

నెలకు రు. 300/-లు సంపాదించండి

డ్రాయింగు & పెయింటింగు

చేతి డ్రాయింగు, స్టెన్సిల్, సైన్‌బోర్డులు తయారు చేయుటము నేర్చుకొని డబ్బు సంపాదించండి, నిపుణులైన డ్రాయింగు మాస్టరు, డ్రాఫ్ట్సుమన్, డిజైనరు వగైరా కండి. ఇంచుమించు 400 చిత్ర పటములు అవసరమైనపాఠములుకలిగి సంపూర్ణమైనది రు. 5/— 88 బొమ్మలతో వివాహజీవితము రు. 5/— పోస్టేజి రు. 1/— అదనం.

Globe Book Depot (A. 42), Halka No. 23, Aligarh City.

తారల సౌందర్య రహస్యము

క్రొత్త ఫేషనులను అనుసరించుటకు



గిరిజ

మోడల్ నెం. 7. ఉచిత కేటలాగుకు.

బి. బి. డ్రెస్ Mfg. కో., రాజమండ్రి

SWASTIK

తమ్ముం తొక్కండే. శ్రావణపట్టీలేదు, ఏమీ లేదు" అంది సరోజకు దూరపు బంధువు ఒకావిడ. సరూకు ఈ మాటలు శూలాల్లా గుచ్చుకొన్నాయి. వెంటనే ఇద్దరూ తిరిగివచ్చారు.

ఆ రాత్రంతా సరూ ఆలోచించి ఒక నిశ్చయానికి వచ్చింది. ఆ మర్నాడు శారదా వాళ్లతో సరూకూడ ప్రయాణమై వాళ్ల యింటికి వెళ్లింది.

శారద భర్త విశ్వం సహాయంవలన సరోజ తన భర్త అయిన డాక్టర్ రామం దగ్గర నర్సుగా చేరింది. రోజూ ప్రొద్దుట ఎనిమిది గంటలకు డ్యూటీలో ప్రవేశించడం, ఒంటి గంటకు ఇంటికి రావడం, సాయంత్రం నాలుగు గంటలకు చేరడం, మరల రాత్రి ఎనిమిది గంటలకు ఇంటికి రావడం — ఇలాగే కొద్దిరోజులు గడిచాయి. ఇంత వరకూ డాక్టరుతో మాట్లాడటానికి అవకాశమే దొరకలేదు. డాక్టరుకూడా తన పనేమో, తనేమో అన్నట్టుగా ఉంటాడు.

ఒకరోజు ఆకాశం మేఘావృతమై ఉన్నది. ప్రొద్దునుంచి వాన పడుతూనే ఉన్నది. సరూకు ఆ రోజు పని లేకపోవటంవల్ల వరండా గుమ్మంలో నించొని కురిసే వానను, మబ్బుగా ఉన్న ఆకాశాన్ని చూస్తున్నది. డాక్టర్‌కూడా అక్కడే ఒక కుర్చీలో కూర్చుని చదువుకొంటున్నాడు. డాక్టరు చదువుతున్న పుస్తకం మూసి, "నర్స్" అని పిలిచాడు.

సరూ దగ్గరగా వెళ్లి, "ఎస్, డాక్టర్" అన్నది.

"ఆ చూడు..." అంటూ నసిగాడు డాక్టర్.

"సందేహిస్తారెందుకు? చెప్పండి" అంది.

"ఆఁ ఏమీలేదు. నిన్ను చూస్తూ ఉంటే నా సరూ జ్ఞాపకం వచ్చింది. నీలో ఆమె పోలికలు బాగా ఉన్నాయి" అన్నాడు.

"ఏం, ఏమయ్యిందండీ?" ఆమె వచ్చే నవ్వు ఆపుకొంటూ అన్నది.

"ఏమీలేదు. ఆమె బాగానే ఉంది. కానీ పుట్టింట్లో ఉంది."

"ఏం, మీమీద అలిగి వెళ్లిందా?" అన్నది సరూ.

"లేదు. నేనే ఆమెను తీసుకొని రాలేదు" అన్నాడు డాక్టర్.

"ఎందుకని తీసుకొని రాలేదు?"

"అదంతా ఒక పెద్ద కథ. డబ్బే ప్రధానం మా నాన్నకు. డబ్బు ఇవ్వలేదు వాళ్ల నాన్న. ఆయన ఉద్దేశ్యం ఇప్పటికే కట్నం తక్కువని. ఇది కూడా ఇవ్వలేక పోతే, తన పరువు ప్రతిష్ఠలకే నష్టమంటాడు."

"పోనీ, మీరు నచ్చి చెప్పలేకపోయారా?"

"చాలా చెప్పిచూశాను. చెపితే వింటాడా? ఏమైనా అంటే, మళ్లీ పెళ్లిచేసుకో అంటాడు. ఈ బాధ పడలేక ఎటైనా పారిపోదాం అని పిస్తోంది."

"ఎందుకండీ, అంత బాధపడతారు? పోనీ ఆ డబ్బు మీరే ఇవ్వండి. ఆ డబ్బు మామగారు పంపారని చెప్పండి."

"అదీ ఆలోచించాననుకో. ఆయనకు నిజం తెలిస్తే ఉగ్రుడైపోతాడు."

"ఎందుకండీ, అంత భయపడతారు? ఎలా తెలుస్తుంది? అయినా చూడండి, డాక్టరుగారూ, డబ్బుకోసం కాపురం చెడగొట్టుకుంటారా? డబ్బుకోసం ఒక స్త్రీజీవితం నాశనం చేస్తారా? ఆమె మీకోసం ఎంత కలవరిస్తూ ఉంటుందో కాస్త ఆలోచించారా? గట్టిగా అంటున్నా అని కోపగించుకోకండి, డాక్టర్! మీకేం? మగవారు. మళ్లీ పెళ్లిచేసుకొన్నా చెల్లుతుంది. కానీ, ఆడదాని జీవితం అధోగతి పాలవుతుంది. కనుక డాక్టర్! నా మాట విని, మీ భార్యను తెచ్చుకోండి. తండ్రితో తగాదా వస్తుందని అనుకొంటున్నారేమో? వస్తే ఆయన ఏం చేస్తాడు? ఆయన ఆస్తిలో చిల్లిగవ్వ ఇవ్వనంటాడు. మీ సంపాదన మీకు చాలదా? ఏ తండ్రిఅయినా తన కొడుకు సుఖం కోరతాడుకాని ఇలా బాధ పడడం కోరడు."

"నిజమే, నర్స్. నిజమే. నీ మాటలు



కాలిన కొమ్మ ఫోటో—వి. జగదీశ్ (మద్రాసు-34)

వింటాను. నా కళ్ళు తెరిపించావు. చీకటిలో ఉన్న నన్ను వెలుగులోకి తెచ్చావు. నీమేలు ఎన్నటికీ మరువను. తప్పక ఒక వారం రోజుల్లో సరూను తీసుకువచ్చి తీరతాను" అంటూ చరచరా వెళ్లి పోయాడు.

గట్టిగా నిట్టూర్చింది సరూ, తన బాధ్యత నెరవేరినట్లు. తనకిక్కడ ఇంకేమీ పనిలేదు. ఆ మరునాడే తన ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి శారదకు, విశ్వానికి కృతజ్ఞత తెలిపి ఇంటికి మరలింది.

నాలుగయిదు రోజుల తరువాత ఒకరోజు ప్రొద్దుట లేచి బావిదగ్గర ముఖం కడుక్కొంటున్నది, సరూ. తమ్ముడు రవి "అక్కయ్యా! బావగారు వచ్చారు" అంటూ చెప్పి హడావిడిగా పరుగెత్తాడు.

"ఇప్పుడేనా రావడం? కులాసాగా ఉన్నావా, నాయనా? ఎన్నాళ్లకు మామీద దయకలిగింది?" అంటూ పరామర్శించాడు, సరోజ తండ్రి.

సరూకు సిగ్గు, కోపం రెండూ ముంచుకు వచ్చాయి. తను పగలల్లా ఆయనకు కనపడలేదు.

ఆరాత్రి చక్కగా అలంకరించి ఉన్న గదిలో మంచంమీద కూర్చున్నాడు, రామం. పాలనురుగులాంటి తెల్లటి చీరతో, తల నిండా మల్లెపూలతో, మెల్లిగా అడుగులో అడుగు వేసుకొంటూ రామం ప్రక్కన నిలుచుంది, సరూ.

ఒక్క నిమిషం ఆమె ముఖంలోకి సూటిగా చూశాడు, రామం. సరూ సిగ్గుతో తల వంచు కొంది.

"సరూ!"

"ఊఁ."

"ఎంత నాటకం ఆడావు!"

"నాటకమా?" అని ఆశ్చర్యం నటన చేసింది, సరూ.

"ఇంకా ఎందుకు నాటకమాడతావు? నాకు పూర్తిగా తెలుసు."

"ఏమని? ఎవరు చెప్పారు?"

"మీ శారద భర్త విశ్వం నా స్నేహితుడే. వాడే చెప్పాడు."

"అలాగా! అయితే కోపం వచ్చిందా?"

"కోపం దేనికి? మంచిపని చేశావు. నీవంటి అందాల రాశి, సుగుణవతి నాభార్య కావటం నా అదృష్టంకదూ!"

"ఆఁ ఆఁ ఆపండి పొగడ్తలు."

"ఇవి పొగడ్తలా? నిజంగానే అంటున్నాను. అప్పుడే నీవు నా సరూవని తెలిస్తే, నిన్ను అంత కష్టపెట్టేవాడినా?"

'పోనీలెండి. కష్టం ఫలించింది. మనం కలుసుకొన్నాము. అంతే చాలు."

"ఆరోజు నీమాట వినకపోయినట్లయితే, ఇటువంటి సుందరాంగిని, తెలివిగలదానిని పొంద లేక పోయేవాడినేమో! నన్ను క్షమించు, సరూ!" అంటూ రామం కనుకొలకులలో నీరు నింపాడు.

"ఛ! ఏమి మాటలు అవి?" అంటూ కన్నీరు తుడిచింది.

"నీవు నిజంగా మనిషి గావు. దేవతవు."

"అబ్బా! మీరు ఎంత మంచివారండీ!"

"నిజం కాదా?" అంటూ ఆమెను దగ్గరకు తీసుకొన్నాడు.

★